# ప్రవాహాల్లో తృణకణాలు

విజయ



అంగాలు రేగి పడుతున్నాయి. మా మనసుల్లో అలల్లాగే, అవి కూడా అందని సమాధానాలకోసం పరుగెత్తి, ఢీకొని, ఓడిపోయి వెను దిరిగి పోతున్నాయి. శారద మౌనంగా కూర్చుంది. ఆమె చీర కుచ్చెళ్లు తడిసిపోయాయి అంచుల వద్ద. అస్తమిస్తున్న సూర్యుని కాంతి ఆమె కళ్లలోంచి ప్రతిఫలించింది.

అప్పటి శారదకు, ఇప్పటి శారదకు ఎంత భేదం! రెండు జీవితాల దూరం గతాన్ని, భావినీ విభజించాయి.—

* * *

మానవ హృదయాంతర్గత భావాలు, విప్పిచెప్ప రాని సమస్యలు. ఉద్రేకోత్సాహాలూ, వ్యక్తిత్వ పరిణామాలు ఏ బేరామీటరుకు అందవు. కాని, ఒక్కోసారి పరీక్షగా జరిగిపోయిన సంఘటనల్ని మథించి, కించిత్ హృదయం, కొంత మనస్సూ జోడించి ఆలోచిస్తే, కొంతవరకు సమస్య విడిపోవచ్చు.

* * *

రాజు నాకు బాల్యమిత్రుడు. నాలుగోక్లాసు నుంచి మాకు పరిచయం. ఆ రోజుల్లో కారు ఉండడం రాజఠీవి అన్నమాట. వాడలాగే, రాజులాగే వచ్చేవాడు బడికి. వీలయినప్పుడల్లా నేను వెంటనే ఉండేవాడిని. అలాగే స్కూలుఫైనలు దాకా వచ్చాం. దాంతర్వాత నేను బయాలజీ స్వీకరించి, మండూక సంహారం కానిచ్చాను. వాడు లాజిక్, హిస్టరీ తీసుకుని ఫ్రెంచి రివల్యూషనులో మునిగిపోయాడు. క్లాసులూ, పాఠాలూ వేరయినా ఒకటే కాలేజీ కాబట్టి ఇంటర్మీడియట్‌తో మా అనుబంధం దృఢతరం అయింది. తర్వాత నేను 'డాక్టరీ' కి మద్రాసు పోవడం, వాడు 'లా' చదవటానికి బెల్గాం పోవడం జరిగింది.

మొట్టమొదటిసారిగా మాకు ఈ ఎడబాటు కొంత బాధగా కన్పించినా, ఎవరి పన్లలో వాళ్లం మునిగిపోయి, కొంత ఉత్తరాల ద్వారా, కొంత మా అంతరంగంలో ఉన్న స్నేహంవల్ల కప్పిపుచ్చుకున్నాం బాధని. నేను అనాటమీ, పాథాలజీల్లోనూ, వాడు కంపెనీ లా, పీనల్ కోడులోనూ మునిగిపోయాం.

వేసవి సెలవులకు నేనూ, వాడూ తిరిగి ఊరికి రావడంతో, మా జీవిత కాండలో సరికొత్త నాటకాలకు నాందీ ప్రస్తావన జరిగిందని చెప్పగలను. బహువచన ప్రయోగం—మా—అని—సరికాదేమో, కాని, వాడిని గురించే చెప్పబోతున్నా; వాడిని నాతో బాటు కాక, మరో విధంగా ఆలోచించుకోలేను— ఈనాటికి కూడా—ఇంత జరిగినా కూడా—

వాడిని చూడగానే కొంచెం నవ్వే వచ్చింది. గొంతు మారిపోయి మాంచి కోడె రంకె వేసినట్లు వినిపించింది. వాడు కరచాలనం చేసినప్పుడు వాడిలో నూతనంగా శక్తి కన్పించింది. ఈ సందర్భంలో మా వయస్సులు 18—19 సంవత్సరాలని చెప్పాలి. వాడి మాటల్లో, నడకల్లో క్రొత్త ధీమా, ఠీవీ, దమకూ తెలియవచ్చాయి. వాడూ అదే మాటలు నన్ను గూర్చి అన్నాడనుకోండి—కాని వాడిలో మార్పు మాత్రం కొట్టవచ్చినట్లు కన్పించింది.

"టెన్నిస్ ఆడుతున్నాను ఈమధ్య—నీవో ?' అన్నాడు మాటల్లో.

"అబ్బే .... టైం ఉంటేనా ? వీలయితే సెలవు రోజున 'చెస్' ఆడతాను .... అదీ ఒకటి రెండు మూవ్స్ కాగానే లేచిపోతాను పనిమీద" అన్నాను.

ఆమాట లనగానే ఒక విలక్షణం స్ఫురించింది వెంటనే మా ఇద్దరి మధ్యా. నాకు టేబిల్ టెన్నిస్ కూడా రాదు. మహా అయితే చెస్, కారమ్స్.

మా ఇద్దరి స్వభావాలూ విరుద్ధ దిశల్లో బయలుదేరాయా అనే సంశయం కలిగింది.....

నేను మూడో సంవత్సరంలో ఉన్నప్పుడు వాడో సారి మద్రాసు వచ్చాడు. పోయినసారి చూచిందాని కంటే, ఇంకా ఠీవిగా ఉన్నాడు. మాటల్లో ఆవేశం, కళ్లల్లో ఉద్రేకం వెలిగాయి.

"ఒరేయ్, మూడేండ్లు చదివావు కదా మెడిసిన్! చెడ్డ అలవాట్లు పోవాలంటే ఏం చేయాలిరా ?" అని అడిగాడు.

"రోజూ దినానికి మూడుసార్లు పేము బెత్తంతో తగిలిస్తే సరి" అన్నాను. నవ్వాడు; కళ్ళు మూతలు పడిపోయాయి. పైకి దువ్విన నొక్కుల జుత్తు నృత్యం చేసింది రేగి .... మెడ నరాలు ఉబ్బి, పైకి వచ్చినట్లు కన్పించాయి.

"మరేం లేదులే—బెల్గాంలో రెండు చుక్కలు వేయటం అలవాటయింది" అన్నాడు; ఏ-రేం ప్రమాదం లేనట్లు.

"ఇక్కడ అవేం కుదరవు .... హాస్టలు రూల్సు! ఒప్పుకోరు" అన్నాను.

"ఒరేయ్—నీవింకా వెనుకటి రోజుల్లో ఉన్నావురా —పద" అన్నాడు.

రాత్రి తొమ్మిది గంటలకు ఇల్లు చేరేసరికి గగనమయింది. మళ్లీ మాట్లాడనని బెదిరించిం తర్వాత అతి కష్టంమీద నాతో వచ్చాడు గదికి. రాత్రంతా పొర్లుతూనే ఉన్నాడు పడకమీద .... జాలీ, కోపం—రెండూ కలిగాయి.

ప్రొద్దున్నే షేవింగ్ వగైరా అయింతర్వాత ఇద్దరం బయల్దేరాం హాస్పిటల్ వేపు ....

"అన్నట్టు—వచ్చిన పని మరిచేపోయాను. సాయంత్రం కొంచెం షాపింగ్ ఉంది.... చైనా బజార్‌కు పోదాం ...." అన్నాడు.

"ఏం ? ప్రెజంటా ఎవరికయినా ?" అన్నాను; తలూపాడు.

"అవును—శారదకి" అన్నాడు..

ఇదంతా వ్రాసేముందు పాత్రల్ని పరిచయం చేయడం ముగించాల్సిందసలు. శారద గురించి రాయాలంటే, వండర్‌ఫుల్ అనో, 'ఏ—వన్' అనో రాయలేను .... వరుసకి రాజుకి మేనత్త కూతురు. చిన్నప్పట్నించీ రాజు—స్నేహితంతోబాటు శారదతో కూడ పరిచయం నాకు. కాలేజీ రోజుల్లోంచి శారదతో చనువు కూడా బాగా—రాజులాగే —పెరిగింది. మొత్తంమీద శారదతో ముఖాముఖి మాట్లాడగల పరిచయం ఉండిపోయింది .... చిన్నప్పుడే శారదకూ, రాజుకూ 'ముడి' పెట్టేశారు పెద్దలు.

"ఏం ? విశేష మేమయినా ఉందా ?" అన్నాను కుతూహలంగా.

"ఆఫ్‌కోర్స్—మరి ఎంగేజ్‌మెంట్ అనౌన్స్ చేసేందుకు నేను ఉంగరం ప్రెజెంట్ చేయక్కర్లేదా ఏమిటి ?" అన్నాడు.

మరే పరిస్థితుల్లోనో అయితే అంత మంచి వార్త విని ఆనందించేవాడిని కాని, పోయిన సంవత్సరం శారదతో మాటల్లో, నేను తెల్సుకున్న విషయాల వల్ల ఈ వార్త విని పూర్తిగా హర్షించలేక పోయాను. వివరంగా చెప్పాలంటే, శారద—వాళ్ల నాన్నగారిని కడుపులో పుండు చూపించటానికని మద్రాసు తీసుకువచ్చింది. అప్పటికే నేనో పెద్ద అపర ధన్వంతరిలాగా పరిగణించబడడంచేత, వైద్యం కాకపోయినా, మంచి డాక్టరును ఎన్నుకోవడం నాకే అప్పజెప్పింది శారద. మా ప్రొఫెసర్ సలహాపైన డా. గురుదాస్ గారికి చూపించడం, ఆయన ఆపరేషన్ చేస్తాననడం చాలా అనవసర విషయాలు.

ఒకరోజు—అంటే, శారద మద్రాసులో అప్పుడు గడిపిన వారం రోజుల్లో ఒకరోజు—ఇద్దరం మెరీనాకు పోయాము. నీళ్లల్లో కాళ్ళు తడుపుకుంది శారద. నాకు బాగా గుర్తు—

ఆకాశంరంగు చీర కట్టుకుంది. వెల్వెట్ జాకెట్ మీద ఎండ పడి మెరిసింది. ఇద్దరం కూర్చున్నాం.

శారదే ప్రారంభించింది ముందు....

"నిన్ను ఒక విషయం అడగాలి ...." అంది.

"ఎవర్ని గురించి ?" అన్నాను.

"నా గురించి ... పూర్తిగా చెప్పాలంటే నా వివాహము గురించి" అంది.

"నీ వివాహం గురించి, నన్నడగడం దేనికి ?" అన్నాను ఆశ్చర్యపోయి.

తలెత్తి చూసింది శారద. మరొకరయితే కరిగిపోయి ఉందురు ఆ చూపుల్లో మండి. వెంటనే వెన్నెల్లాంటి నవ్వు విరిసింది.

"భలేవాడివేలే—నా కామాత్రం తెలుసు!" అంది.

"అసలు సంగతి చెప్పు—చీకటి పడుతూంది" అన్నాను.

"అయితే విను—నీవు నన్నేవిధంగా అయినా అర్థం చేసుకో—అది నీ యిష్టం—నా అదృష్టం...మరొక మనిషిమీది భావాలు వ్యక్తిగత విషయాలు. నాకూ, రాజుకూ పెండ్లి జరగడం మంచిదంటావా ?"

"అది చిన్నప్పట్నుంచీ, అందరూ ...."

"అందర్ని గూర్చి అడగడంలేదు నిన్ను" అంది వేడిగా. "నీ అభిప్రాయం అడిగాను. రాజుకీ, నీకూ ఉన్న స్నేహం; నాకూ, రాజుకూ ఉన్న బంధుత్వం కన్నా గట్టిది. మా బంధుత్వం, మాతో ప్రమేయం లేకుండా—నీ వన్నట్లు—పెద్దలు ఏర్పరచింది— మీ స్నేహం మీకై మీరు తెలిసి, కావాలని పెంచుకున్న అనుబంధం" అంది.

"నీకూ, రాజుకూ పెండ్లి నా కిష్టంకాక మరేమవుతుంది.?" అన్నాను.

సూర్యు డస్తమించాడు. మూసే చీకటిలో శారద ముఖం గమనించబోయి విఫలుణ్ణయ్యాను. ఆ ప్రసన్న సౌందర్యమూర్తి మందహాసం వెనుక ఎన్ని కారుమేఘాలున్నయో కలిన్పించలేదు నాకు. ఉరుములు మాత్రం లేశమాత్రం ధ్వనించాయి.

"మరి నీకు ఇష్టం కాకపోతే—నీవు ఇష్టపడతావనే నా ఊహ శారదా !" అన్నాను ఎలాగో.

"చూడు—నీవు చదువుకున్నావు. శరీర శాస్త్రంతోబాటు మనస్తత్వ పరిశోధన నేర్పారా మీకు ?" అంది.

"నిజం చెప్తున్నాను. రాజును పెండ్లి చేసుకోడం నీకు ఇష్టంలేదని నే ననుకోలేను" అన్నాను. నవ్వింది శారద—నెమ్మదిగా.

—45వ పేజీ చూడండి

# ప్రవాహంలో

## తృణకణాలు

15—వ పేజీ తరువాయి

"పోనిలే—స్నేహధర్మం చూపించుకున్నావు. కాని ఒక్కమాట అడుగుతాను — ఇందాకా వచ్చింది కాబట్టి—విధివశాత్తూ అతని మేనత్త కూతుర్నై పుట్టడంతోనే అతనికి నేను అంకితం కావాల్సిందేనా ? నా జీవిత భాగస్వామిని ఎన్నుకోలేను సరే, అతన్ని అర్థం చేసుకోవటం కూడా వీలుకాదా ?" అంది. మాటలు సూటిగా గురిచెదరక నాటాయి నాకు.

"శారదా! రాజామీద ఎందుకు వచ్చిందా అపనమ్మకం ?" అన్నాను.

లేచింది శారద .... నేనూ లేచాను. ఇనుక దులుపుకుంది శారద.

"తెలీదని దాచిపుస్తే నంటావుకదూ ? నీకే కాదు; నాకూ స్నేహితు లుండగలరు బిల్గాంలో— త్రాగి తందనాలాడే రాజాకి నన్ను నేను ఎందుకు అర్పించుకోవాలో చెప్పగలవా ?" అంది.

ఆరోజు చీకటి—తెరల మధ్య నన్నుపై ప్రశ్నవేసి, ఉక్కిరి — బిక్కిరి చేసిన శారదకు, రాజా ఎంగేజిమెంట్ ప్రెజెంట్ కొనబోవటం—దానికి నా సెలక్షన్ ! ఆ ప్రశ్నకు సమాధానం చెప్పలేకపోయాను. నేను, వారిద్దరి వైవాహిక జీవిత బంధాలకు నాందీ—వాక్యం పలకడమా ?

* * *

"శారద నచ్చుతుందా రాజా ?" అన్నా సందేహిస్తూనే.

"వాడ్డయు మీన్ .... మద్రాసు నీళ్ళు పైత్యం చేశాయేంరా నీకు ? శారదకూ, నాకు పెండ్లి సరిగ్గా రెండు నెలలుంది. తాంబూలాలు, వ్యవహారాలు అన్నీ అయిపోయాయి. అందుకనే ప్రెజెంటు" అన్నాడు.

కంగ్రాచ్యులేట్ చేశాను. నవ్వి, భుజం తట్టి బయల్దేరాడు.


అంతా తిరిగి—తిరిగి, అయిదువందల అరవై రూపాయలు పెట్టి ఉంగరం కొన్నాడు రాజా. దాన్ని ఇన్స్యూర్డ్ పార్సెల్లో శారదకు పంపించి, బిల్గాం వెళ్ళిపోయాడు.

ఆతర్వాత నెలరోజులు గడిచిం తర్వాత కాబోయే నా కో ఉత్తరం వచ్చింది శారద వద్దనుంచి సంబోధన లేదు. ఎక్సర్సైజు—నోట్సు నుంచి కాగితాలు చించి, వాటిమీద వ్రాసింది శారద :

"కాబోయే భార్యకు నీ మిత్రుడు పంపిన— కనీసం వెయ్యి రూపాయల ఖరీదుచేసే ఉంగరం ఖరవయి అయిదు రోజుల ముందే చేరిందని చెప్పడం కాదు ఈ ఉత్తరం లక్ష్యం—

మనుష్యులూ, భావాలూ, ఉద్దేశాలూ, మాటలూ చేతలూ, పరిస్థితుల్నిబట్టి క్షణక్షణానికి మారుతాయని నా భావం. రాజా ఎలాంటివాడయినా నా కక్కర్లేదనిపిస్తోంది. నేనూ, మా నాన్న, కుటుంబం రాజావాళ్ళకి చాలా ఋణపడి ఉన్నాం — మా మామయ్య చనిపోయేలోగా పెండ్లి జరిగిపోతుంది ఆయన ఆత్మకు శాంతి నివ్వబోతున్నాం. ఆడదాని మాటలకు అర్థాలుంటాయి.... ఆలోచిస్తే—

ఏమో, ఎవరికి తెలుసు—రాజా తెలివితక్కువ వాడు కాదు. నాకూ, అతనికి పద్దెనిమిది సంవత్స









# ఐ టెక్స్ (కాటుక)

శాస్త్రీయంగా తయారైనది

**అరవింద్ లేబరేటరీస్**

పి. బి. 1415, మద్రాసు-17.

తెలంగాణా జిల్లాలకు, హైదరాబాద్ మినహా ఆంధ్రప్రదేశ్‌కు ఏజెంట్లు.

**ప్రగతి ఏజెన్సీస్,**

పులిపాటివారి వీధి, విజయవాడ-1.

---

మందాగ్నులై ఆకలి లేని, ధాతునష్టము చెంది, బలహీనత్వ సంపదను యనుభవించలేకుండు అంగవరములు బలహీనత చెంది ఎన్నిగీయుట, శుక్లనష్టము, లత్తునష్టము, ధాతుదౌర్బల్యము నరముల బలహీనత, శరీర కృశత్వము

**మహాపంచశర కల్పం**

హరించి వీర్యవృద్ధి కలిగించు రసాయనం సీసా రు10/-పోస్టు ఖర్చులు రు1 25 అదనం

**మదనతిల్ల (పైమర్దనకు)**

అంగసంపుష్టికి సీసా రు 10/

**చరకాశ్రమం ఫార్మసీ** ఫోన్ 2240

14, సత్యనారాయణపురం, విజయవాడ 3.

---

## 20 రోజులకు మాత్రము



తగ్గింపు ధరలు. కాశ్మీర్ బ్యూటీ వేసవి చీరలు. ఒక్కొక్కటి ధర రు 7/50 2 చీరలు రు 14 3 చీరలు రు 20. ఒకే తడవ 3 చీరలు కొనువారికి పోస్టేజి, ప్యాకింగు ఉచితం

**బహుమతులు:-** 2 చీరలు కొనువారికి ఒక జత హెయిర్ క్లిప్స్. 3 చీరలు కొనువారికి ఒక బ్లవుజ్, ఒక జత హెయిర్ క్లిప్స్. మీ ఆర్డరును వెంటనే పంపండి. మీ అడ్రసు ఇంగ్లీషులో వ్రాయండి

THE ROYAL STORES (APM)
Post Box No 1774, Delhi-6.

---

## శ్రీబాలాంజనేయ ప్రశ్న


సంతానము, రోగములు, వ్యాపారము, వివాహం, పరీక్షలు, మనుష్యులయొక్క రాకపోకలు, దొంగిలించిన సొమ్ము, విడిపోయిన భార్య మీరు కోరిన 5 ప్రశ్నలకు వెంటనే వ్రాసి పంపగలను. రూ. 2 ఎం.ఓ. చేయండి. నెలల వారీగా 12 నెలలకు 1 సం॥రం జాతకం రూ 2. పూర్తి పేరు, ప్రశ్నలు వ్రాసిన తెలియజేసినచాలును

**హనుమాన్ జ్యోతిషాలయము,**

10వ లైను, అరండల్‌పేట, గుంటూరు 2

---

మీకు ప్రియమైన పాన్‌మాస్ ఎప్పుడూ తాజాగా అందజేస్తున్నాం




Manufacturers
KRISLAR INDUSTRIES
P B No 13, V V Puram, Bangalore-4

---




సర్వ గర్భాశయ వ్యాధులను పోగొట్టి, ఆరోగ్యముగా సంతాన మొసంగును. అన్నిచోట్ల దొరకును. సీసా 2.50

**కృష్ణా లేబరేటరి బెజవాడ**


# ప్రవాహంలో

## [illegible]

... నా ఆదృష్టం ... ఆపుడయింది. అప్పట్నుంచి వారితోక్కే తీరాలని నా సంకల్పం.—నా కథనిమీద—"ప్రేమ" ఉందా లేదా అని నీవు వర్ణించుకుంటూ నా దగ్గర్నించి కూడా సహాయం లభించదు. వివాహం జరగడం మాత్రం ఖాయం. ఆ తర్వాత నా అదృష్టం—నీ ఆశీర్వాదం — ఉంటాను.

'శారద.'

ఆ ఉత్తరం వెనుక ఉన్న జీవిత నాటక క్రమం ఆరోజు బోధపడింది కాని, ఆరోజు నాకు ఏమీ అర్థంకాలేదు. శారద నిజంగానే రాజుని ప్రేమించి ఉండవచ్చు.—రాజు పద్ధతులు మార్చుకుని, శారదని మక్కువగా చూసుకోవచ్చు.

ఏదో జరుగబోతూ ఉందన్న భయం ఒకవేపు పీకుతూ ఉన్నా, రాజూ, శారదా సుఖంగా ఉండాలనీ, అన్నివిధాలుగా ఆనందించాలనీ మనసారా కోరుకున్నాను.

రాజు అనిన ప్రకారం వివాహం జరిగిపోయింది. ఐదు రోజులపాటు వైభవంగా జరిపించారు. ఒక్క క్షణం తీరిక దొరకలేదు నాకు. హనీమూన్‌కు బెంగుళూరు వెళ్ళారు రాజూ, శారదా. నేను మద్రాసు వెళ్ళాను వెంటనే. కొద్ది రోజులకే జాబు వచ్చింది శారదనుంచి....రెండే రెండుముక్కలు:

'నేను ఎంతో ఉత్సాహంతో ఒక మహాకార్యం చేయబూనుకున్నాను. అందులో సఫలీకృతురాల్ని అయితే సరే—లేకా ...

శారద.'

శారద మనో—ప్రవృత్తి అర్థంకాలేదు నాకు.

పెండ్లయిన నెల రోజులు శారదా, రాజూ కలసి ఉండడం నాకు తెలుసు. ఆ తర్వాత రాజు బెల్గాంకు పోతున్నానని వ్రాశాడు. శారదనుంచి మళ్లీ ఉత్తరాలు లేవు. జవాబులు రాలేదు జాబులు వ్రాసినా కూడా. బెల్గాం నుంచి వాడిని గూర్చి కాని, శారద గూర్చి కాని వార్తా రాలేదు. ఆఖరికి నా మద్రాసుకు. టెస్ట్ మాచ్ అయినా రమ్మని వ్రాశాను. రాలేనని నిర్మొహమాటంగా వ్రాశాడు. ఏమి లేదన్నాడు.

అయిదు నెల్ల తర్వాత తొలిసారిగా శారద వ్రాసిన ఉత్తరంతో నా మనస్సు ఆనందంతో పరవళ్ళు తొక్కింది.

ఆఖరికి శారదే గెలిచేలా అనిపించింది.

"రాజు నుంచి జాబులు వస్తూన్నాయి—అప్పు డప్పుడూ. కాని, ఇక్కడికి ఒక్కసారి రమ్మని వ్రాశాను. జవాబు రాయలేదు. పదిరోజు లయి పోయింది వెళ్ళేముందు తప్పక వస్తానన్నాడు. నీవయినా వ్రాయి. నాకోసం కాకపోయినా, కనీసం నీ అల్లుడి కేక కోడలికోసం అయినా ఆయన్నిక్కడ కోసారి రమ్మని వ్రాయి— శారద."

వెంటనే రాజుకి పెద్ద ఉత్తరం ఘాటుగా వ్రాసి పంపాను. మొదటి కాన్పుకు భర్త, భార్య దగ్గర ఉండటం మానసికంగా భార్యకు ఎంత ధైర్యం ఇస్తేదీ, ఎంత ఆనందం కల్గించేదీ వివరించాను. నేను 'డాక్టరు'గా ఈ ప్రపంచంలోకి వచ్చేటప్పుడు వచ్చిన పిల్ల లందరూ వారి తండ్రులు తల్లి దగ్గర ఉన్నప్పుడు ఎంత సులభంగా ఈ ప్రపంచ ప్రవేశం చేసిందీ లెక్కలేసి, స్టాటిస్టిక్స్ పంపాను. శారదకు కూడా జాబు వ్రాశాను.

అయిదారు రోజుల తర్వాత రాజా జవాబు వ్రాశాడు:

"నీ ఉత్తరం అందింది. నీవు చెప్పిందంతా నిజమే అయ్యుండాలి. కాని బెల్గాం వదిలి రావటం ఇప్పట్లో కొంచెం వీలుకాదు. కాని నిన్నో సహాయం అడుగుతున్నాను. సమయానికి నీవు వెళ్ళి అన్ని నడుపియాలా చేయి. ఇది నా కోరిక.. నీమీద నాకు ఎంతో నమ్మకం .... మరోలా అనుకోకు ...
రాజా."

తర్వాత శారదకు జాబు వ్రాశాను; సాధ్యమయినంతగా అనునయిస్తూ. వారం రోజులు తిరగ్గానే శారద నన్ను ఆహ్వానిస్తూ రాసింది. ప్రొఫెసర్‌తో చెప్పి, బయలుదేరాను.

శారదను అప్పటికే హాస్పిటల్‌లో చూపించడం, అంతా అయిపోయింది. నేను వాళ్ళింట్లో కూర్చుని అదీ ఇదీ చదువుకుంటూ, శారదను ఓ కంట చూచుకుంటూ గడిపాను. ఒకరోజు ఇద్దరం, భోజనాలయింతర్వాత హాల్లో కూర్చొనుండగా, శారద అంది:

"రాజాకి టెలిగ్రాం ఇస్తున్నాను. రాజా వస్తే సరి, లేదా, నేను ఓడిపోయినట్లు ఒప్పుకుంటాను.

"తప్పక వస్తాడు శారదా" అన్నాను ఆశిస్తూ.

ఆ మర్నాడు రాజా — దగ్గర్నుంచి ఓ జాబు వచ్చింది. శారద కూడ అది తెలుసుకుంది. కాని, ఏమిటని అడగలేదు. రాజా వ్రాశాడు:

"నీవు శారదకు సహాయంగా వెళ్ళిఉంటావన్న నమ్మకంమీదనే ఈ అడ్రసుకు రాస్తున్నాను. బహుశా ఈవేళ్టికి నేను ఓ తండ్రిని అయి ఉండవచ్చు. ఒక విషయం చెప్పదల్చుకున్నాను నీకు. చాలా వ్యక్తిగత విషయం; హనీమూన్ రోజుల్లో జరిగింది:

"నాది చాలా దుడుకు స్వభావం అని నీకు తెలుసు. నాకు ఏదయినా కొంచెం 'అతి'. నేనూ, శారదా ఆరోజు సినిమాకు పోదామని ప్రోగ్రాం వేసుకున్నాం ప్రొద్దున్నే. ఎందుకో సాయంత్రం అయ్యేసరికి నాకు రాత్రి తొమ్మిది గంటల ఆటకి వెడదా మనిపించింది. శారద ఒప్పుకోలేదు. అనవసరంగా ఎడముఖం, పెడముఖం అయిందా రోజు. సెకండ్ షోకి రాలేదు శారద. నే నొక్కడినే వెళ్లి వచ్చాను. శారద తలుపు తీలేదు. మరో రూంలో పడుకున్నాను ఆ రాత్రికి.

ఇదంతా ఎందుకు రాస్తున్నానో గ్రహించావనుకుంటున్నాను. నేను క్షణక్షణానికి మారుతూంటాను. నాకు నిలకడ అయిన స్థిర—ప్రవృత్తి లేదు. శారదని నేను వివాహం చేసుకుంది ఇందుకోసం—ఆమె నాకు చాలా విభిన్నం; కాంట్రాస్ట్—ఆమె పట్టుదలతో, అర్థం చేసుకుంటుందనే ఆశతో పెండ్లికి ఒప్పుకున్నాను. ఆమె పట్టుదల, మొండితనాలకి మరో రూపంగా కన్పించింది నాకు.

ఆరోజునుంచి మాకు సరిగ్గా సఖ్యం కుదరలేదు. శారదకు నామీద ఏదో కోపం, అసూయ ఉన్నా యనిపిస్తుంది నాకు. శారద కొంచెం ఆలోచించి, తనను తాను అవగాహన చేసుకుని ప్రవర్తిస్తే, చాలా బాగుండేదేమో—

ఆఖరికి నేనే మారాలా? కాని, ఎంతయినా శారద నా భార్య—నీలయితే రావాలని ఉంది—కాని చెప్పలేను. ప్రయత్నిస్తాను—ఏ విషయం వెంటనే టెలిగ్రాం ఇవ్వు— రాజా."

ఈ సంగతి శారదకి చెబుదా మనుకున్నాను, కాని ఎలాగూ రాజా వస్తే, వార్త విని కాచుకొని ఉంటుందన్నా, అదే ఎక్కువ ఆనందం ఇస్తుందని అనుకుని, చెప్పలేదు. అలా అయితేనే ఆ పునస్సమాగమం మరింత ప్రగాఢంగా ఇద్దరి మనస్సుల్లోనూ తగిలి, పాత పొగను తోసేస్తుందని ఆశించాను. శారదతో ఆ సంగతి అందుకని, ప్రస్తావించనే లేదు.

ఆ మర్నాడు రాజానుంచి మరేమీ జాబు రాలేదు.. ప్రతిరోజూ కాచుకుని కూర్చున్నాను. వారం రోజులయినా, రాజా రాలేదు.

శారదకు నొప్పులు ప్రారంభించటమే, విపరీతంగా వచ్చాయి. రాజాకు ఎలాగయినా రమ్మని ఎక్స్‌ప్రెస్—టెలిగ్రాం పంపాను రహస్యంగా. శారదను పట్ట శక్యంకాలేదు. రాత్రంతా వార్డులో తయారుగా, భయంభయంగా గడపాల్సివచ్చింది..

మరునటిరోజు ప్రొద్దున చంద్రాస్తమయం సమయానికి, దాదాపు వేకువజామునకు ముందు మరో గంట ఉందనగా, శారద పండులాంటి శిశువుని కంది — మైకంలో.

కాని, రాజా, శారదల దురదృష్టంకొద్దీ, ఎంత ప్రయత్నించినా, ఎంత కొట్టినా శిశువు నోరు విప్పలేదు. విరిగిన మనసుల విఫల ప్రయత్నాలు నిర్జీవాకృతిగా రూపొందాయి.. డాక్టర్ షెపర్డ్ పెదవి విరిచి, 'సారీ' అంది..

ఒక పత్రికలో ప్రకటన:
"మాజీ హీరో వేషాల నటుడికి
డ్రామాలలో పాత్రలు కావలెను.
స్టేజిమీద శవాలు, నేపథ్యంలో
శబ్దాలు రెండింటికీ పనికివస్తాడు.
కె. వి. ఎస్.

మైకం వదిలింతర్వాత శారదకు ఈ వార్త చెప్పలేకపోయాను. సంగతి గ్రహించిన శారద ఎలా బాధపడుతుందో అని చాలా సతమత మయ్యాను. శారద చేయి మంచులాగా ఉంది నా చేతిలో; కండ్ల వెనుక ఆశా నిరాశల వెలుగునీడలు దోబూచులాడాయి పెనవేసుకుంటూ.. శారద కంట నీరు మాత్రం రాలేదు చెప్పింతర్వాత.. "మనం దురదృష్టవంతులం" అని ఒక్కక్షణంపాటు కాబోలు శారద కండ్లు ఆర్పింది; నిర్లిప్తంగా, ఆ తర్వాత నా వేపోసారి చూచి, గోడవేపు చూడసాగింది. ఆమెచేయి నిర్జీవంగా, అచేతనంగా, ఘనీభవించిన నిరాశలాగు చల్లగా నిలిచింది నా చేతిలో. చాలాసేపు గడిచింది. తర్వాత పాలిపోయిన పెదవులు ప్రయత్నంమీద విప్పి, అడిగింది: "రాజా వచ్చాడా?" అని.

అడ్డంగా తలూపాల్సివచ్చింది.

శారద కళ్ళుమూసుకుంది. నా చేయి ముఖానికి వత్తుకుంది. వేడి కన్నీరు గుండెల్నుంచి వచ్చింది....

"ఓడిపోయాను — ఓడిపోయాను" అంది ఏడుస్తూ....

అంతదాకా ఉబికి వస్తూన్న శోకం కట్టలు త్రెంచి రా—సాగింది. ఆ వేదనా వాహినిలో నేను కొట్టుకుపోయాను.

ఆ తర్వాత ఆరునెలలకు గాని, శారద పూర్తిగా కోలుకోలేదు. నేను మద్రాసు వెళ్ళిపోయాను వారం రోజులు కాగానే— ఆ ఆరునెల్లలోనూ శారద నాకు ఒక్క జాబు రాయలేదు. రాజా జవాబివ్వలేదు ఎన్నిసార్లు వ్రాసినా..

రోజులు గడిచిపోయాయి — నెమ్మదిగా, భారంగా, యాంత్రికంగా జరిగిపోయిందంతా... ఆపగలిగిందెవరు దాన్ని?

* * *

"నేను రేపు మద్రాసుకు పోవాలి శారద!" అన్నాను.

శారద జవాబీలేదు.. తలూపింది నెమ్మదిగా..

"జి. టి. లో వెడతావా?" అంది తర్వాత.

"అవును" అన్నాను. తలెత్తి క్షణంసేపు చూచింది నావేపు.

"రాజా కలుస్తాడా?" అంది చాలాసేపు ఆలోచించి అడిగినట్లు.

"తప్పకుండా.. నేనే బెల్గాం వెళ్తాను.. తీసుకొస్తా నిక్కడికి" అన్నాను నా ప్రగల్భాలు నేనే నమ్మ ప్రయత్నిస్తూ..

"మరేం లాభం ఉండదు. వృథా శ్రమ..రాజా... రాజా, రాడు—" అంది.

పరాజిత అయిన శారద–కంఠంలో ఆ వేదన నన్ను చలింపజేసింది. ఆమె వెంటనే మళ్ళీ చెప్పింది:

"నిన్ను ఒక సంగతి అడగాలనుకుంటున్నాను చాలా రోజుల్నించీ.... ఆ రోజు నీవు చెప్పలేదు— ఆ పాప— ఆడా.. మగా?"

గొంతు వణికింది.... ఆ వెనుక బాధ, ఆశ, దొరకని ఆనందపు అందం కన్పించాయి.. ఆమెవేపు చూచాను..

కూలిపోయిన పురాతన భవనాల బీటల్లో మొక్కలు నవ — వసంతంలో చిగురించటంలేదా అన్పించింది.. హిమాలయ శిఖర శీతల ప్రాంగణంలో మాత్రం సూర్యరశ్మి సోకడంలేదా? వెచ్చదనం, వెలుగూ ఇవ్వటంలేదా భగవంతుడక్కడ?

"మగపిల్లవాడు శారదా!" అన్నాను. వెంటనే ఒక వింత ఊహ స్ఫురించింది.

"శారదా, నిజంచెప్పు— ఆ పిల్లవాడే బతికి ఉంటే — ఎలా ఉండేది—?" అని అడిగాను ఆతృతగా.. ఇంతదాకా దొరకని ఏదో సమాధానం, వస్తుందని ఆశిస్తూ..

శారద తలెత్తింది.

ఆమె కండ్లవెంబడి నీరు ప్రవహించింది. హృదయాంతరాళాల్లో పగిలిన అగ్నిపర్వతాల సెగలు కొట్టాయి.

విధి–తాడిత అయిన శారద ఉన్మాదినిలాగా ఏడవసాగింది. నిస్సహాయంగా చూస్తూ కూర్చున్నాను..

ఆ దుఃఖానికి ఉపశమనంలేదు..

ఆ గాయానికి మందూ, ఆ జీవికి శాంతీ లేవు. తెలిసి తెలిసీ, లోతు తెలియని ప్రవాహంలోకి దిగటం ధైర్యం లక్షణం..

దిగి, సుడిగుండంలో చిక్కుకోవటం దురదృష్టం కాని, అందులో చిక్కుకుని అంతమొందే దౌర్భాగ్యులకు గడ్డిపోచలు చూపి, ఏడిపించి నాశనం చేయటం ఆ భగవంతుడికయినా సరే, అనర్హమయిన పని—నీచమయిన కార్యం—

చీకటి చుట్టూ అలుముకుంది.

ఇద్దరం లేచాం..

మా వెనుక సంక్షుభిత సాగరం ఘోష పెట్టింది.★